# వలపు వరద

-'పుష్యమి'

శ్రీదేవి గట్టుమీద నడుస్తోంది- తన మిత్రురాలితో కలిసి.

ఆ పక్కనే వున్న గుడి మెట్లమీద కూర్చుని, గోదారి వైపు కాకుండా, శ్రీదేవి వైపే చూస్తున్నాడు శ్రీనివాస్.

పరికిణీ, ఓణీల్లో పరువానికే కొత్త అందం తెచ్చినట్లుగా వుంది శ్రీదేవి. యవ్వనపు సొగసులు ఓనమాలు నేర్చుకుంటున్నట్లు ఒంపులు తిరిగిపోయి వున్నాయి.

సంతోషంగా ఏదో కబుర్లు చెబుతోంది శ్రీదేవి.

గాలివాటుకి వినబడుతున్నా, ఆమె గొంతే తప్ప, ఆ మాటలేవీ తలకి ఎక్కనట్లు ఓ మైకంలో వుండిపోయాడు శ్రీనివాస్.

శ్రీదేవి చామన ఛాయలో వున్నా, ఆమెలో ఏదో తెలియని అందం వుంది. అందం కూడా అయస్కాంతం లాంటిదే! అందుకే అంతగా ఆకట్టేసుకుంది శ్రీనివాస్ హృదయాన్ని.

ఆమెలో నాజూకుదనం కన్నా, నిండుదనం ఎక్కువ. అయితే ఆ నిండుదనం ఎక్కడ వుండాలో బాగా తెలిసినదానిలా ఆమేరకే పరిమితం కావడంతో ఎబ్బెట్టుగా అనిపించదు.

ఆ పల్లెటూరిలో పెద్దగా కాలక్షేపం లేదు.

మగవాళ్ళయితే బస్సాగే చోటున వున్న కాకా హోటల్లో కూర్చుని, కబుర్లు చెప్పుకుంటారు.

ఆడవాళ్ళకి రచ్చబండ కబుర్లు చెప్పుకునే ఛాన్స్ లేదు.

శ్రీదేవి ఓ రైతు కూతురు. పట్నంలో వున్న కాలేజీలో ఇంటర్ వరకూ చదివి, ఫెయిల్ కావడంతో చదువు ఆపేసింది.

రోజూ స్నేహితురాళ్ళతో సరదాగా గడపటం అలవాటయిన శ్రీదేవికి యింట్లో కూర్చోవాలంటే విసుగ్గా అన్పించి, సాయంత్రం వేళలలో క్రమం తప్పకుండా కొండాలమ్మ గుడికి వస్తుంది.

శ్రీదేవిని నిరంతరం గమనించే శ్రీనివాస్‌కి ఆ విషయం తెలుసుకోవడానికి ఎంతోసేపు పట్టలేదు.

రోజూ వచ్చి, అక్కడ కూర్చోవడం ప్రారంభించాడు.



అడల్ట్స్ ఓన్లీ!

శ్రీదేవి అంటే పిచ్చి యిష్టమనే విషయం అతనికి తెలుసు! అయితే దాన్ని ప్రేమని అంటారని మాత్రం తెలియదు.

రెండేళ్ళ క్రితం జాతరలో అందంగా అలంకరించుకుని, కనబడ్డ శ్రీదేవి- శ్రీనివాస్ హృదయం చెదరగొట్టింది. అప్పటినుంచి ఆమెని గమనించడం ప్రారంభించాడు.

గమనిస్తున్నకొద్దీ ఏవేవో అందాలు కనబడసాగాయి. శ్రీనివాస్ మనసు కేరింతలు కొట్టింది.

శ్రీదేవి నవ్వు బాగుంటుంది. నడక బాగుంటుంది-

తల దించుకున్నప్పుడు ఆమె బుగ్గల్లో సిగ్గు బాగుంటుంది.

శ్రీనివాస్‌కి తన్మయత్వం ఉన్నతస్థాయికి చేరుకుని శ్రీదేవి తన గుండె ముంగిట్లో వలపు ముగ్గులు పెట్టాలన్నంత కోరిక పెరిగింది.


శ్రీనివాస్‌కి...శ్రీదేవి తండ్రితో పోలిస్తే పెద్దగా ఆస్తిపాస్తులు లేనట్లే! అతని కుటుంబమంతా గోనెసంచుల వ్యాపారమే ఆధారంగా జీవిస్తున్నారు. జనపనార తీసుకుని గోనెలు, సంచులు కుట్టడం-వాటిని అమ్మడం వారి వృత్తి!

కొన్నేళ్ళక్రితం వరకూ వారి వ్యాపారం బాగానే సాగుతుండేది. ఎవరికి వాళ్ళు సొంత గుడిసెల బదులు పెంకుటిళ్ళు కట్టుకున్నారు. ఇంట్లో ఆడవాళ్ళు కోళ్ళు పెంచి, గుడ్లు అమ్ముతుండేవాళ్ళు.

ఇక పదేసి సెంట్లయినా పొలం కొనుక్కుందామనుకునేలోగా క్యారీబ్యాగ్‌లు వచ్చిపడ్డాయి. ప్లాస్టిక్ కవర్ల ముందు పాతకాలపు గోనెసంచులు ఎవరికి కావాలి?

శ్రీనివాస్ డిగ్రీ వరకూ చదివాడు. బొటాబొటీ మార్కులతో పాసయ్యాడు.






సర్కారు ఉద్యోగం కోసం అవస్థలు పడే కన్నా, కులవృత్తిని నమ్ముకుంటే బాగుం టుందని అదే పనిలో దిగాడు.

శ్రీదేవిది-వాళ్ళదీ ఒకటే కులం! అయితే శ్రీదేవి తండ్రి శ్రీనివాస్ లాంటి వాడికిచ్చి, పెళ్ళిచేసే ప్రశ్నేలేదు.

మరేదీ దారి?

శ్రీదేవిని దక్కించుకోవడానికయినా మంచి వుద్యోగం కోసం ప్రయత్నించాలను కున్నాడు.

కానీ శ్రీదేవికి తనంటే ప్రేమ వుందో-లేదో? అది అడిగే ధైర్యం కూడా లేకపోయింది శ్రీనివాస్‌కి.

శ్రీదేవి వెళ్ళిపోతుంటే, అలా చూస్తూ వుండిపోయాడు.

గట్టుమీద మొలిచిన పచ్చగడ్డి పరకలు అలవోకగా శ్రీదేవి పాదాలను తాకుతున్నాయి.

పరకాయ ప్రవేశ విద్య వచ్చివుంటే, కొద్దిసేపు అయినా ఆ పచ్చగడ్డిగా మారిపోవాలన్పించింది శ్రీనివాస్‌కి.

క్రమేపీ శ్రీదేవి దూరమైంది. వెలుతురు పడమటి కొండ ల్లోకి వాలిపోయింది. హఠాత్తుగా చలిగాలి వీచడం ప్రారంభ మైంది.

గట్టున వున్న ఇసుక గాలికి రేగి, కళ్ళల్లో పడింది. శ్రీని వాస్ లేచి నిలబడ్డాడు. ఆకాశం అప్పటికే మబ్బులకి లొంగి పోయింది.

'వానొచ్చేలా వుంది' అనుకుంటూ యింటివైపు అడుగు లేశాడు.

చినుకులు ఎన్నో ఏళ్ళ విరహం తర్వాత ప్రియురాల్ని చూడబోతున్న ప్రియుడి చూపుల్లా ఆత్రుతగా భూమ్మీదకి జాలువారాయి.

★★★

ఇంట్లో కరెంట్ పోయింది.

కోడిగుడ్డు చిమ్నీలోని చిన్నిదీపం చీకటిని పెద్దగా తరిమికొట్టలేకపోతుంది.

ఆ చిమ్నీయే ముందు పెట్టుకుని, ఓ కాగితం మీద రాయసాగాడు శ్రీనివాస్.

'ప్రియమైన శ్రీదేవిగారికి-

నమస్తే!

ఇలా రాస్తున్నానని కోపం తెచ్చుకోవద్దు. మీరంటే నాకు చాలా యిష్టం! మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని పూజిస్తున్నాను.

మీకు తగ్గవాడ్ని కాదనే విషయం నాకు తెలుసు! అయితే మీరు సుఖంగా, ఆనం దంగా వుండటానికి నేనెంత కష్టమయినా పడతాను. మీకు నామీద నమ్మకముంటే, నా ప్రేమని అంగీకరించి, నన్ను మీవాడ్ని చేసుకోండి!

లేదంటే మిమ్మల్ని ప్రేమించే ఓ దీనుడు వున్నాడనే విషయం గుర్తుంచుకోండి!'

''ఒరేయ్ శ్రీనూ'' అంటూ పిల్చింది వాళ్ళ అమ్మ. ఉత్తరం ఆపి, ''ఏంటమ్మా?'' అన్నాడు శ్రీనివాస్.

''హనుమంతయ్యగారు ఓ పాతిక గోనెసంచులు కావా లని కబురుచేశారు. కాస్త వెళ్ళి, యిచ్చేసి రా...'' అంటూ గోనెసంచులు కట్ట అతని చేతికిచ్చింది వాళ్ళ అమ్మ.

ఎగిరి గంతేసినంత పనిచేశాడు శ్రీనివాస్. హనుమం తయ్య అంటే శ్రీదేవి తండ్రే!

మళ్ళీ మరొక్కసారి శ్రీదేవిని చూసే అవకాశం దొరికింది.

★★★

వానలో తడుస్తూనే, హనుమంతయ్య యింటికెళ్ళాడు శ్రీనివాస్. దారిలో బురదంతా ప్యాంట్ మీద చిమ్మింది.

''ఈ వానలో తీసుకురాకపోతే ఏం? రేప్పొద్దున్న తీసుకు రాకపోయావా?'' అన్నాడు హనుమంతయ్య చుట్టనుసి పక్కకి విదుల్చుతూ.

''లేదండీ-మీ పని అంటే జాగే లేదు'' అంటూ యింట్లోకి తొంగి చూశాడు శ్రీనివాస్.

''అమ్మా-శ్రీదేవి! శ్రీను బాగా తడిసి వచ్చాడు! తినడానికి ఏదన్నా వేడిగా వుంటే పెట్టు'' అని కూతుర్ని పిల్చాడు హనుమంతయ్య.

శ్రీనివాస్ మనసు ఈల వేసింది. కాస్త ఏకాంతం చిక్కిందా-శ్రీదేవికి ఈ వుత్తరం యిచ్చేస్తాడు. చివరన 'శ్రీదేవికి ముద్దులతో శ్రీనివాస్' అని తను రాశాడా-లేదా?

ఈలోగా శ్రీదేవి వచ్చింది. ఓ ప్లేటులో తాటిరొట్టె పెట్టి, శ్రీనివాస్‌కి యిచ్చింది.

బెల్లంతో కలిపి వండిన ఆ తాటిరొట్టె తింటూ అన్నాడు శ్రీనివాస్ ''తాటిరొట్టె చేయడం అందరికీ చేతకాదండీ! మీరు బాగా చేశారు''

శ్రీదేవి మర్యాదకో..లేక నిజంగానే ఆ పొగడ్తకి ఆనందించిందో తెలియదు కాని నవ్వింది.

ఆ నవ్వు మళ్ళీ శ్రీనివాస్ గుండెల్ని కోసింది. జేబు లోని వుత్తరం గుర్తుకొచ్చింది.

అప్పుడే ఏదో పనున్నట్లు హనుమంతయ్య లోపలి కెళ్ళాడు.

శ్రీనివాస్ గుండె చేత పట్టుకుని, ''శ్రీదేవిగారూ!'' అని పిల్చాడు.

లోపలికెళ్ళబోతున్న శ్రీదేవి వెనక్కి తిరిగింది.

''ఏంటి శ్రీనూ?''

శ్రీనివాస్ గుండె దడదడమని కొట్టుకోసాగింది.

**చలి ఎక్కువవుతున్నకొద్దీ శ్రీనివాస్ మనసు పూహల పూయల పూగసాగింది. తలకింద పెట్టుకున్న దిండు అర్ధరాత్రి హఠా త్తుగా శ్రీదేవి ఎత్తయిన గుండెలుగా మారి పోయినట్లు భ్రమించాడు. దోసిళ్లల్లో వాన చినుకులు పట్టి, ఆ గుండెలమీద జల్లితే ఏమవుతుందో వూహించుకున్నాడు-వాన చినుకులకి అచోటు వదిలి రాబుద్ధికాక, ముత్యాలుగా హారం కట్టి, ఆటలాడుకుంటాయి.**

## A జోక్స్

### ఎలా?

''నా భార్య ఇప్పుడు గర్భవతి'' చెప్పాడు రేవంత్ తన ఫ్రెండ్ శామంత్‌తో.

''ఆరు నెలలుగా మీ ఇద్దరూ మాట్లాడుకోవటం లేదన్నావుగా మరి నీ భార్య గర్భవతి ఎలా అయింది'' ఆశ్చర్యంగా అడిగాడు శామంత్.

''మాట్లాడితేనే గర్భం వస్తుందని ఎవరు చెప్పారు నీకు'' విసుక్కున్నాడు రేవంత్.

### భయం

''నా భార్య నన్ను పడక గదిలోకి పిలిస్తే నాకొకటే భయం, మరి నీకెలా వుంటుంది?'' అన్నాడు రేవంత్.

''భయపడను'' చెప్పాడు శామంత్.

''పరవాలేదే...ధైర్యవంతుడివే''

''నీ భార్యను చూసి నేనెందుకు భయపడతాను, ఆమె భయపడాలిగానీ''

### పెళ్లి

''నాన్నా నాకు పెళ్లెప్పుడు చేస్తావు?'' అడిగాడు కొడుకు.

''తొందరేంట్రా, ఈడురానియ్'' అన్నాడు తండ్రి

''పెళ్లి చేస్తే నలుగుర్ని కనేవాడివి అని హేళన చేస్తోంది పక్కింటి ఆంటీ''

-'శారి'

(హైదారాబాద్)


ఉత్తరం యిచ్చేద్దామంటే, మనసులాగా చేయి వణికింది.

''ఏమిటో చెప్పు-డబ్బులా?''

తల అడ్డంగా ఆడించి, ''వాన బాగా వస్తుంది కదా! గొడుగుంటే యిస్తారా? రేప్పొద్దున్నే తెచ్చి యిస్తాను'' అన్నాడు శ్రీనివాస్.

''దానికేం భాగ్యం?'' అంటూ గొడుగు తెచ్చి యిచ్చింది శ్రీదేవి.

గుమ్మంలో ఆమె జడలోనుంచి కింద బడ్డ గడ్డి గులాబీ కనబడింది. శ్రీదేవి గమనించకుండా అది తీసి, అపురూపంగా జేబులో దాచుకున్నాడు శ్రీనివాస్.




శ్రీదేవికి ఎలా తెలియజేయడం తన ప్రేమని? ఇంటికి వెళ్తుంటే దారిలో ఆ ప్రశ్న శ్రీనివాస్ మనసుని దొలుస్తూనే వుంది.

వాన పెరిగిందే తప్ప తగ్గలేదు. గాలి హోరు హెచ్చింది.

చలి వణికిస్తుంటే, శ్రీదేవి జ్ఞాపకాల సెగతో వేడి కాచుకున్నాడు శ్రీనివాస్. ఇలాంటి చలిరాత్రి శ్రీదేవి తనదగ్గరుండే రోజెప్పుడా అని మనసు వెర్రి కలలెన్నో కన్నది.

శ్రీదేవి పెదవులు తన వళ్ళంతా నులివెచ్చని మంటలు రగిలిస్తుంటే-

ఆ చీకటి, చలిలో ఆనందం కోసం సాగే అద్భుతమైన అన్వేషణ తలచుకుని, మనసు పులకరించింది.

చలి ఎక్కువవుతున్నకొద్దీ శ్రీనివాస్ మనసు వూహల వూయల వూగసాగింది.

తలకింద పెట్టుకున్న దిండు అర్ధరాత్రి హఠాత్తుగా శ్రీదేవి ఎత్తయిన గుండెలుగా మారిపోయినట్లు భ్రమించాడు. దోసిళ్ళల్లో వాన చినుకులు పట్టి, ఆ గుండెలమీద జల్లితే ఏమవుతుందో వూహించుకున్నాడు-వాన చినుకులకి ఆచోటు వదిలి రాబుద్ధి కాక, ముత్యాలుగా హారం కట్టి, ఆటలాడుకుంటాయి.

తన వూహకి తనకే నవ్వొచ్చింది శ్రీనివాస్‌కి.

బయట గాలిలో, వాన ఉధృతంలో, వాతావరణంలో పూర్తిగా మార్పు.

తెల్లవారేటప్పటికి...

★★★

గోదావరిలోని ఆ ప్రశాంత గమనం ఎక్కడికి పారిపోయిందో తెలియదు. ప్రళయానికి మారుపేరులా ఉరిమింది, గోదారి.

రేవుగట్టుకి ఎప్పుడు గండిపడుతుందో తెలియదు. గోదావరి నీటిమట్టం క్షణక్షణానికి పెరుగుతూనే వుంది. వాన తగ్గింది. అయినా సూర్యుడు అవేవీ చూడదల్చుకోలేదన్నట్లు మబ్బులతో కళ్ళు మూసుకున్నాడు.

రేడియోలో వింటున్న వార్తలకి వూరంతా అదిరిపడింది.

గోదావరికి వరదొచ్చింది. రాజమండ్రి రైల్వే బ్రిడ్జి అంచులవరకూ వచ్చాయట నీళ్ళు. చుట్టుపక్కల వూళ్ళు కొన్ని మునిగిపోయాయి.

ఏ నిమిషాన అయినా, తమ వూళ్ళోకి గోదావరి వచ్చెయ్యవచ్చు.

రైల్వేబ్రిడ్జి వరకే నీటిమట్టం పెరిగితే ఇక మామూలు మిద్దెలు, యిళ్ళు ఓ లెక్కా? ఊరు వూరంతా వదిలి వెళ్ళడానికి సన్నాహాలు ప్రారంభించింది.

లారీలు, ట్రాక్టర్లు, బళ్ళు..ఏది దొరికితే అది పట్టుకుని వెళ్ళిపోతున్నారు జనం. ఏమీ దొరక్కపోతే నడిచివెళ్ళడానికి, సిద్ధపడి వెళ్ళిపోతున్నారు.

శ్రీనివాస్ యింట్లోవాళ్ళు కూడా వూరొది లేశారు. శ్రీనివాస్ మాత్రం వుండిపోయాడు. ఇంట్లోవాళ్ళకి కనబడకుండా నక్కినక్కి దాక్కున్నాడు.

అతని మనసు వరద మీద లేదు-శ్రీదేవి గురించే!

వాళ్ళది డాబా యిల్లు. హనుమంతయ్య కాస్త ధీమాగా వున్నాడు. వూరు మునిగినా తమ మేడ వరకూ రాదని.

అలాంటి వెర్రి నమ్మకాలున్నవాళ్ళు, వదిలేసి వెళ్తే ఆస్తిపాస్తులు ఏమవుతాయో అనుకున్నవాళ్ళు కొంతమంది వూళ్ళోనే వుండిపోయారు.

శ్రీనివాస్‌కి గోదావరి తీరు చూస్తుంటే, భయంగానే వుంది. ఊళ్ళోకి నీళ్ళొస్తే, శ్రీదేవి ఏమవుతుంది?

శ్రీదేవి తన ప్రాణం..ఎంతో సుకుమారి! పూలజడ భారమే ఆమె మోయలేదన్పిస్తుంది. అలాంటిది ఈ విపత్తును ఎలా తట్టుకోగలదు?

ట్రాక్టర్‌లో అందరి మధ్యా వూపిరాడక, పట్నంలో...ఎక్కడో...ఏ పాఠశాలలోనో ఎవరో చేసిన అన్నదానంతో భోంచేసే శ్రీదేవిని వూహించుకోలేకపోతున్నాడు. అలాగని యిక్కడే వరదలో కొట్టుకుపోవడం..ఎలా శ్రీదేవిని సురక్షిత ప్రాంతానికి చేర్చడం?

శ్రీనివాస్ అనుకున్నంత అయ్యింది.

గట్టుదాటి, వూరివైపు ఒరగా అయినా తొంగి చూడని గోదావరి-ఒక్కసారి వూరిని చూసిపోదామని వడివడిగా వచ్చింది.


ఊళ్ళో మిగిలిన కొంతమంది ప్రాణభయంతో పరుగులు తీశారు. దగ్గర్లో వున్న కొండ ఒక్కటే వారికి రక్షగా కనబడింది. పరుగు తీసేటప్పుడు తమ ప్రాణమే తప్ప, భార్యాబిడ్డల గురించి పట్టించుకున్నవాళ్ళు లేరు. ఎవరికి వారు చెల్లాచెదురు... హనుమంతయ్య కూడా అంతే!

కొండ అంతా నిన్నా..మొన్నటి వానకి తడితడిగా వుంది. పిచ్చిపిచ్చిగా పెరిగిన పచ్చగడ్డి చీదరగా వుంది. మామూలుగా ఆ కొండ ఎక్కడానికి తటపటాయించేవారికి, చావు తెగింపు వచ్చి, ఎలాగోలా కొంత పైకి ఎక్కేశారు. కొండమీద పాడుబడిన ఓ గుడిమంటపం వుంది. అక్కడికి చేరుకోవడానికి ఓ సన్నని కాలిబాట వుంది.

శ్రీదేవి ఆ దారే పట్టింది. భయంతో వణికిపోతుంది. ఆమె వెనకనే వస్తున్నాడు శ్రీనివాస్. ఆమే తన వెలుగులా అనుసరిస్తున్నాడతను.

''శ్రీదేవిగారూ...అటు..అటు..అటు నడవండి!'' అని అరిచాడు శ్రీనివాస్.

మంటపం దగ్గర కూలబడ్డారు. శ్రీదేవి వెక్కెక్కి ఏడవసాగింది. ఆకాశం మీదకి



## గోవింద ఫాన్!

కుర్ర హీరోయిన్ రాణీ ముఖర్జీకి గోవిందా అంటే మొదట్నుంచీ బోల్డు అభిమానమట. ఆమె సినిమాల్లోకి రాకముందు నుంచీ ఆమె గోవిందా ఫాన్‌ట. ఇప్పుడామె హీరోయిన్‌గా ఎక్కువ సినిమాల్లో గోవిందాతోనే నటిస్తోంది. అదేంటి? ఆయనతోనే అన్ని సినిమాలు చేస్తున్నారు? అని అడిగితే- అవకాశాలు అలా అనుకోకుండా కలిసొస్తున్నాయి. అంతే కాదు, చాలా మందిలా కాకుండా గోవిందా సిగరెట్లు తాగరు, డ్రింకులు ముట్టుకోరు, అలాగే సెట్లో అనవసరంగా ఎవర్నీ తిట్టరు... ఇలాంటి మంచి క్వాలిటీస్ గోవిందాలో వుండడం నేను గమనించాక ఆయన పట్ల అభిమానం మరింతగా పెరుగుతోంది, అని మురిసిపోతోంది రాణీ ముఖర్జీ.

-జె.ఎం.


# రకరకాల పక్షి గూళ్లు

ప్రకృతిలో విహరించే పక్షులు తమ నివాసం కోసం రోజుల తరబడి కష్టించి గూళ్లను నిర్మించుకుంటాయి. ఈ గూళ్లు ఎన్నెన్నో రకాలుగా, ఎంతో సొగసుగా ఉండి ఆ విహంగాల పనితనం మనకు విభ్రాంతిని కలిగిస్తుంది.


పక్షుల గూళ్లలో చాలావరకు అవి పుల్ల, పుడక, ఎండుగడ్డి, ఆకులు, బురదతో ఎంతో కట్టుదిట్టంగా నిర్మించుకుంటాయి. మ్యాగ్‌పై అనే పక్షికి దొంగ పక్షిగా పేరుంది. అది ఏ చిన్న వస్తువు, అందమైనది ఎక్కడ దొరికినా వాటిని ఎత్తుకుపోయి గూడును నిర్మించుకుంటుంది.

అయితే అన్ని పక్షులు గూళ్లను కట్టవు. ఫాల్కన్లు, నైట్‌జీల్స్ వంటి పక్షులు తమ గుడ్లను నేలమీద వుంచుతాయి. గుడ్లగూబలు చెట్లతొర్రల్లో గూళ్లను కడతాయి. వడ్రంగి పిట్టలు బలమైన, పొడవైన, పదును గల ముక్కులతో చెట్లకు రంధ్రాలుచేసి వాటిల్లో హాయిగా, వెచ్చగా నివశిస్తాయి. కింగ్ ఫిషర్లు నీటికి సమీపంలో ఉండి తమ సూదైన ముక్కులతో చెరువులు, నదుల గట్లకు రంధ్రాలుచేసి వాటిల్లో నివాసం ఏర్పరచుకుంటాయి.

హారన్‌బిల్ అనే ఓ పక్షి వుంది. అది చిత్రమైనది. చెట్ల మొదళ్లలోని పైభాగంలో తొర్రలను ఏర్పాటు చేసుకుని వాటిల్లో ఉండి గుడ్లను పెడుతుంది. గుడ్లను పెట్టగానే అది తనను తాను ఆ గూటిలో బందీగా చేసుకుని తన గూడుకు వున్న ప్రవేశద్వారాన్ని కప్పివేస్తుంది. తను లోపలే ఉండి అది తన రెట్టలతో గూడు ముందు భాగాన్ని కప్పుతుంది. సిమెంట్‌వలె దాని రెట్టలు ఎంతో గట్టిపడతాయి. ఒక మూల మాత్రం చిన్న రంధ్రాన్ని ఉంచుతుంది. ఆ రంధ్రం గుండా ఆ ఆడప



క్షిని ఎంతగానో ప్రేమించే మొగ పక్షి ఆహారాన్ని అందిస్తూ వుంటుంది. ఈ హారన్‌బిల్ గుడ్లను పెట్టిన తరువాత తన గూటిలో వంద రోజులు వుండి, అంతకాలం గుడ్లను పొదు



గుతూనే వుంటుంది. చివరికి అవి పిల్లలు అయిన పిమ్మట గూడు బయటకు వస్తుంది.

నెమలి తన గుడ్లను నేలపై పెడుతుంది. ఉష్ణపక్షి గుడ్లను భూమిలోపల పెట్టి పైన మట్టిని కప్పేస్తుంది. భూమి లోపల ఎప్పటికప్పుడు ఒక క్రమంలో సరిచేయడం కొరకు మాత్రమే అది తన తలను ఇసుకలోకి, మట్టిలోకి దోపుతుంది. అంతేగానీ భయపడి కాదు.

కోండోర్ అనే పెద్ద పక్షి కూడా గూడును కట్టదు. అది కొండ గుహల్లోని అతి ఎత్తయిన ప్రదేశాల్లోగల కొండ పగుళ్లలో శత్రువుకు చిక్కకుండా గుడ్లను పెడుతుంది. అది రెండు సంవత్సరాలకు కేవలం ఒక్క గుడ్డును మాత్రమే పెడుతుంది. ఈ గూళ్లల్లో చాలావరకు కప్పుల ఆకారంలోగానీ, గిన్నెల రూపంలోగానీ ఉంటాయి. హామర్ అనే పక్షి అతి విశాలమైన గూటిని ఆరడుగుల విస్తీర్ణంలో నిర్మించుకుంటుంది. ఆ గూడు లోపల మూడు గదులు వుంటాయి. లోనికి ప్రవేశించడానికి మార్గాన్ని అడుగు భాగంలో ఏర్పాటుచేస్తుంది.

ఆఫ్రికాలోని దర్జీ పక్షి చాలా తెలివైనది. అది అందమైన గూడు నిర్మించేటప్పుడు ముందు ప్రవేశద్వారంతోపాటు వెనుక ద్వారాన్ని ఏర్పాటు చేసుకుంటుంది. శత్రువు తన గూటిలోకి ప్రవేశించిన వెంటనే అది వెనుక మార్గం గుండా బయటకు ఉడాయిస్తుంది. కలహారి ఎడారిలో నివసించే దర్జీ పక్షులు 'కలసి వుంటే కలదు సుఖం' అని నమ్మే విహంగాలు. అవి మన అపార్ట్‌మెంట్ బ్లాకుల వలె ఒకే ప్రదేశంలో అనేక గూళ్లను నిర్మించుకుంటాయి. అవి రూపొందించుకునే పెద్ద గూళ్లలో 500 పక్షులు సైతం నివసించగలవు.

ఆఫ్రికాలోని మాసై జాతికి చెందిన గిరిజనులు సెండూలైన్ అనే పక్షులు అతి గట్టిగా కట్టిన గూళ్లను మనీపర్సుగా వినియోగిస్తారు. ప్రపంచంలోని అతి చిన్న గూడు హమ్మింగ్ బర్డ్ నిర్మించేది. 2.5 సెంటీమీటర్లు మాత్రమే ఉంటుంది. ఓస్‌పేస్ పక్షులు అతి పెద్దగా వుండే లావుపాటి గూళ్లను నిర్మిస్తాయి. అవి 1.8 మీటర్లు వుంటాయి. చైనాలోని ప్రజలు ఓ రుచికరమైన పదార్థం కొరకు అర్రులు చాస్తారు. అది పక్షుల గూళ్లనుంచి వండే పదార్థం.

**–కొడిమెల శ్రీరామమూర్తి**

---

మళ్ళీ మబ్బులు దండయాత్రకి వచ్చాయి. ఆ కొండ మీదనుంచి చూస్తుంటే..చెట్టు మీద కూర్చున్న వాడికోసం కింద కాపుగాసిన పెద్దపులిలా వుంది గోదావరి ప్రవాహం.

''ఏడ్వకండి..ఏడ్వకండి'' అని అనునయంగా ఆమె భుజం తట్టాడు శ్రీనివాస్.

''అమ్మా-నాన్నా'' అంది శ్రీదేవి వెక్కెక్కి ఏడుస్తూనే.

''ఏం భయమూ లేదు-వాళ్ళు ఎక్కడోవుండి వుంటారు ఈ కొండమీదే'' అని శ్రీనివాస్ ధైర్యం చెప్పాడు.

ఇద్దరూ కాసేపు మాట్లాడుకోలేదు. చుట్టూ చూస్తుండిపోయారు.

''ఇలా తిండీ తిప్పల్లేకుండా యిక్కడ ఎన్నిరోజులో? మనం బతుకుతామా?'' అంది శ్రీదేవి.

శ్రీనివాస్‌కి నమ్మకం లేదు. మాట్లాడకుండా తల దించుకున్నాడు.

అతను ప్రేమించిన, కోరుకున్న శ్రీదేవి పక్కనే వుంది-కాని ఓ ప్రమాదకర పరిస్థితిలో.

మామూలుగా వుండే అంతస్తుల తేడాలు అక్కడ లేవు. ఇద్దరూ ఒకే కొండపైకి ఎక్కి, తల దాచుకున్నారు.

భవిష్యత్ గురించి, ఎన్నెన్నో కలలు కన్నాడు. ఇక భవిష్యత్ వుందో-లేదో తెలియనప్పుడు ఆ కలల గురించి ఆలోచించేవారెవరు?

జేబులోని వుత్తరం నలిగి, చిరిగిపోయి వుంది.

ఇప్పుడు ఏకాంతం దొరికింది. ఇవ్వడానికి యిది సందర్భమేనా? ఈ ప్రేమలేఖ చూసి, శ్రీదేవి ఏమనుకుంటుంది?

ఏమైనా అనుకోనీ...తిరిగి వూళ్ళోకి అడుగుపెడతాడో లేదో, చస్తాడో బతుకుతాడో తెలియదు.

చనిపోయే ముందయినా, ప్రశాంతంగా చావనీ! ఏదో తెగింపు శ్రీనివాస్‌లో చోటు చేసుకుంది.

ప్రేమలేఖ యిచ్చేశాడు. శ్రీదేవి చదువుతున్నంతసేపు గుండె గుప్పిట్లో పెట్టి కూర్చున్నాడు. శ్రీదేవి చదవడం పూర్తిచేసి, శ్రీనివాస్ వైపు తిరిగి అంది. ''ఎప్పుడూ నాతో అనలేదే?''

''అంటే?''

''వూకొట్టేదాన్నేమో!'' అంది శ్రీదేవి.

ఆ ఒక్కమాట జేగంటలా ప్రతిధ్వనించింది. 'వూ' అన్నప్పుడు కదిలిన ఆమె పెదవులని, బుగ్గల్ని తాకిన చెవిజూకాలని చూసి, విజయానందమో, వివశతో తెలియని స్థితిలో శ్రీదేవిని దగ్గరకు తీసుకుని, ముద్దుల వర్షం కురిపించాడు.

మేఘాలు చినుకులుగా విశ్వరూపం దాల్చాయి.

శ్రీనివాస్‌కి మరింత దగ్గరైపోయింది శ్రీదేవి. ముద్దుకి ఫుల్‌స్టాపే కాదు, కామా కూడా వుండదు. ఆ ముద్దుల వాన ఎప్పటికి నిలిచిపోయిందో, ఏ స్థితిలో ఆగిపోయిందో ఆ యిద్దరికీ తెలియలేదు.

తెలిసేటప్పటికి ఆకాశంలో ఎండ వచ్చింది. వచ్చిన గోదారి వచ్చినట్లే, చడీ చప్పుడు లేకుండా ఖాళీ అయి, వెళ్ళిపోయింది.

ఊళ్ళోవాళ్ళు ఎవరిళ్ళకి వాళ్ళు చేరుకున్నారు. పంతులుగారు రాగానే హనుమంతయ్య శ్రీదేవి, శ్రీనివాస్‌ల పెళ్ళికి ముహూర్తం పెట్టించాడు.

★